**''వేయబోవని తలుపు'' మనసుకు తీయతీయని పిలుపు! ఇద్దరు మనుషులుగా వుంటే అది రాధా రమణీయం! ఒక్క మనసుగా వొదిగితే... రాధా రామాయణమే!**

కదల్టానికి సిద్ధంగావున్న బస్‌లో ఎక్కి కూర్చున్నాడు రామం బీ యీ. (యీ ఎండ్ సీ). టిప్ టాప్‌గా వున్నాడు. బ్లూ కలర్ పాంటులోకి వైట్ టెరికాట్ టక్‌చేశాడు. ఎడంచేతివైపు షర్టు మోచేతుల్దాకా మడిచాడు. వాచీ చూశాడు– 10 గంటలు.

ఉదయం దగ్గర్నుంచీ వాన కాదు మబ్బుపట్టినట్టు ఆకాశం. ఆకాశం నాకోసం అందించే అవకాశం అని ఆనందపరవశ గీతం ఆలాపిస్తోంది అతని హృది.

రామం అందగాడే, హుషారయినవాడే, ఇంజనీరింగు ప్యాసయి వుద్యోగం చేస్తున్నాడు అదేదో దూరదేశంలో. ఈ మధ్య సెలవు పెట్టి ఇంటికి వచ్చాడు. తదాది ఎడతెరిపిలేకుండా ఇంటర్వ్యూలు అమ్మాయిల్తో. నా వ్యూలో ఇంటర్వ్యూ అంటే పెళ్ళిచూపులు అనీ.

చూపులు శుభలేఖలూ, లేత కోరికలు ప్రేమగీతికలూ అని ఎన్నో రాసినవాడు, చదివినవాడు, విన్నవాడూ. పాడినవాడూ. ఇన్ని చూపుల్లో ఏ చూపూ శుభలేఖ కాలేదు. ఏ ప్రియంవదా ప్రియవచనంతో ప్రేమ గీతికలు పాడి లేత కోరికలు తెలపలేదు.

రామం ఆలోచిస్తున్నాడు. పెళ్ళి హోటల్లో టిఫిన్ చెయ్యడం వంటిది. ఎప్పుడూ పక్కవాడి ప్లేట్లోదే బాగున్నట్టు అనిపిస్తుంది. పెళ్ళి మనిషి జీవితంలో మరో కొత్త అర తెరుస్తుంది. జ్ఞాపకాల సంపదల్తో ఆ అర నిండుతుంది. సరదాల దొంతరల్తో నిండుతుందో, వరదాల దొంతరల్తో నిండుతుందో నిర్ణయించేది మీరే: వధువూ, వరుడూ, భార్యా భర్తో, ఆడా, ఈడా!

ఈ అమ్మాయేనా తన జీవిత భాగస్వామిని. తన అభిరుచుల్ని తెలుసుకొనే మేధావిని. మృదుమధురంగా పాకే మందాకిని.

"పెళ్ళి ఏదో ఒకదానితో జోడీగా హాయిగా, భూలోకమందు సౌఖ్యాల విందు" అనుకోలేదు రామం. రామానికి చదువున్న ఆడది కావాలి. సంస్కార మెరిగిన ఓన్నది, సంప్రదాయ గీతాలాపన చేయగలిగే చిన్నది కావాలి.

దీపావళి నాడు "ఈ దీపాలెన్నుంటాయ్ కాంతా?" అంటే, "తప్పు అలా లెఖ్ఖపెట్ట కూడదు" అని అనగలిగే చెలి కావలె. కోరికలే గుర్రాలైతే రామం గొప్ప రౌతు.

బస్సు ఒక పల్లెలో ఆగింది. ఒక నాయుడూ, ఒక ఎంకీ యెక్కారు బస్సు. ఇంకా నాయుడూ, యెంకేనా? ఒక దసరా బుల్లీ, ఒక దసరాబుల్లోడూ ఎక్కారుబండి లేక ఆ వూరి గంగా, ఆమె జేబుదొంగా యెక్కారు బస్సు. రామానికి మాత్రం వాళ్ళు యెంకీ, నాయుడు బావలా తోచారు.

"పూలబాసలు తెలుసు యెంకికి" అనుకున్నాడు. ఆమె చింతపూవుల చీరెచూసి. నాయుడు చుట్ట వెలిగించాడు. అగ్గిపెట్టె ఆమెకిచ్చాడు. అదీ వెలిగించుకుని ఇంద మావా! అంది. వీడు అగ్గిపెట్టె దాచాడు. అయితే వీడు నాయుడుమావా అనుకున్నాడు రామం.


నాయుడూ ఎంకీ కొంతసేపు ఆమాటా, ఈ మాటా ఆడుకున్నారు. తరువాత మెల్లగా కలల్లోకి జారుకున్నారు.

జొన్నచేను కనిపించింది. చేన్లో వెన్నులు గాలి కూగుతున్నాయి. కిటికీ లోంచి చూసుంటే పచ్చటి ప్రకృతి విచ్చుకుని తన విశాల హస్తాలు చాచుకొని వుంది. ఆకుపచ్చదనం ఆహ్లాదకరంగా వుంది. ఎక్కడ చూస్తే అక్కడ నేనై అన్నట్టున్న విశాలమైన పంటచేనుని చూస్తూ ఏఁవిటీ కరువు మరి అనుకున్నాడు రామం.

బస్సు ఒక చిన్న వూర్లో ఆగింది. ఒక సుందరాంగి బస్సెక్కింది.

'సుందరాంగులను చూసిన వేళల కొందరు కలవరపడనేలా?" రామం కలవరపడ్డాడు. కనులుమూశాడు. తెరిచాడు. తెరిచాడుమూశాడు. ఈమె ఏలకారాదు నాభూత భవిష్యత్ వర్తమాన ప్రేయసి అనుకున్నాడు. గతంలో ఆమె తనకు తెలియదని మరచి కన్నుల్లో శాంతి కన్పించడమంటే ఇదే కాబోలు. ఆమె ఏదో పుస్తకం తీసి చదువుతోంది. ఆమె ఎవరో? ఏ వూరో? ఏమిటో ఆ పుస్తకం, ఆలోచిస్తోంది. అతని మస్తకం.


సాదాగావున్న సీదా చిన్నది ఆమె. సాధారణమైన కాటన్ దుస్తులు ధరించింది. చెవులకిజూకాలు లోకాలుశృంగార బాకాలు. ఆమె ధరించిన జూకాలు చిలిపి మాలోకాలు. ఊగుతున్న జూకాలు వూఁ వూఁ అన్నట్టుగా వుంది. ముఖానికి పసుపు రాసుకున్నట్టుంది, పచ్చటి ముఖంలో



జంతికలూ తింటూండగా ఎవరైనా వస్తే దాచేస్తాం. దాచేస్తే దాగని సత్యం ఆంధ్రపత్రిక నేడు వంటరాని వనిత.

చదువు సంస్కారాన్ని పెంచడానికే కాని. సమస్యల్ని తగ్గించడానికేగాని జీవన వనాన్ని తుంచడానికి కాదుకదా.

కట్నంకాదు, కానుకకాదు కావలసింది. జీవనపుష్పాల సౌరభాల గుభాళింపు. భర్త కోర్కెల్ని భార్య. భార్య వూహల్ని భర్త గ్రహించాలి మన్నించాలి. ఏది సుఖమయ జీవనమెక్కడ ? కానరాదె ?




# వేయబోని తలుపు మెడికోళ్ళాము

నల్లటి కళ్ళకి కాటుక చీకటిలా మెరుస్తోంది.

రామం ఊహలు మళ్ళీ పెళ్ళిచూపుల వైపు మళ్ళేయి. ఆ పెళ్ళి కొమరిత రూపమెలాటిదో, చూపు లెలాటివో మాటల తీరూ.... ఆంధ్రదేశం గొడ్డుపోయిందా ? ఒక అమ్మాయికూడా తన ఊహలకి దగ్గరగా రాదేం ? ఒకప్పుడు చదువులేదని ఏడ్చేవారట అబ్బాయిలు. ఇప్పుడు చదువు కొని ఆంధ్రత్వానికి దూరమౌతున్నాం.

చలిమిడి తినడం నామోషీ !

దిబ్బరొట్టెకి గ్యాస్‌పొయ్యి అడ్డం.

అప్పడాలు ఉడిపి హోటల్లో నిన్నటివీ మొన్నటివీ చచ్చినవీ.

వడియాలు కరకరమని నమలడానికి నాజూకు.

చక్కిలాలూ వేగోడీలూతినంగాకతినం.

రామం ఆశాజీవి. ఆ ఆశతోనే ఈసారైనా.... అనుకుంటూ పెళ్ళిచూపులకని బయల్దేరాడు. మెయిల్దారిన బయల్దేరిన కోతి

బ్యాంకింగ్ సర్వీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు

పై రిక్రూట్‌మెంట్ బోర్డువారు జాతీయం చేయబడిన 14 బ్యాంకులలోనున్న 2,694 క్లర్కు పోస్టులను భర్తీ చేయుటకు త్వరలో పరీక్ష నిర్వహించనున్నారు.

పై పరీక్ష కనుగుణంగా, నమూనా ప్రశ్నాపత్రముల ననుసరించి వ్రాయబడిన ఈ క్రింది పుస్తకము చదివి మీ ధ్యేయమును సాధించండి.

"BANK COMPETITION EXAMS"
for Clerical Cadre
By Dr. S. Lakshmi Narayana
M.A., Ph.D.

ఈ పుస్తకములోని విషయ సూచిక : జనరల్ నాలెడ్జ్, జనరల్ ఇంగ్లీషు, Intelligence & Psychological Tests, Arithmetic, Essays & Letter-Writing

ధర : 12-00 రూ॥లు

అన్ని పుస్తకముల షాపులలో దొరుకును లేదా వ్రాయండి :

డి. బోస్ & బ్రదర్స్,
3-3-858, కాచిగూడ,
ఆర్యసమాజ మందిర్ ఎదుట,
హైదరాబాదు-500 027.

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

ఉచితం ఉచితం ఉచితం

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలనైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు ఒక సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.

Address

GAUTAM CHIKITSALAYA (S-DD)
(P.O.) KATRI SARAI (GAYA)

కలు కావతనివి. సాధారణమైన చదువూ, అందం చాలనుకున్నాడు. అర్థం చేసుకునే తెలివి, ఆనందించే హృదయంవున్న అజ్ఞానైనా పర్వాలేదు. అదీ అతని....

బస్సు మరో చిన్నవూర్లో ఆగింది. ఒకతను.... పాతికేళ్ళుంటాయ్. బలంగానే వున్నాడు. పంచెకట్టాడు. చొక్కా వేసుకున్నాడు. చేతిలో సంచి....గబగబ నడిచి ఆమె కూర్చున్న కిటికీదగ్గరికి వెళ్లాడు.

ఆమె ఏదో అంది.

రామానికి వినబడలేదు.

కిటికీలోంచి ఒక చుట్ట అందించింది.

అతను అందుకున్నాడు.

తరువాత చిన్న పెట్టీ, మరచెంబూ అందించింది ఆమె.

తరువాత తను బస్ దిగింది.

జట్కా బేరంచేసి ఆమెను ఎక్కించాడు. తనూ ఎక్కాడు. జట్కా టకటక సాగిపోయింది.

ఆమె బస్ దిగడానికి రామం పక్కనుంచి నడచినపుడు ఆమె మెడలోని మంగళ సూత్రాలు ఒక్కసారి మెరిశాయి. రామం మనసులోంచి ఓ మూలనుంచి ఓ గొంతు 'అయ్యో' అని అరిచింది.

"ఎటు చూస్తే అటు జంటలు బంగరు వలపుల పంటలు" అనీ అనిపించింది.

"నాకెందుకు దొరకరు ఈడూ, జోడూ కుదిరిన తెరవలు? తెరవకోసం తెరువరి అయింది" తనబతుకు అనుకున్నాడు.

ఎప్పుడు లేచారో నిద్రలోంచి ఎంకీ, నాయుడూ ముచ్చటించుకుంటున్నారు. ఎంకి ఎందుకో ఎగిరెగిరి నవ్వుతోంది. నాయుడు మందలిస్తున్నట్టున్నాడు. నాయుడూ నవ్వుతున్నాడు.

పక్కాయన చేత్తో తట్టి 'ఎక్స్క్యూజ్ మీ మాచ్ బాక్స్ వుందా?' అన్నాడు.

రామానికి పీకలవరకూ కోపం వచ్చినా 'సారీ నో సర్' అన్నాడు మర్యాదకి.

అదేంటో కొంతమంది మాచ్ బాక్స్ కొనరు. ఒకటీ అర సిగరెట్‌లు కొని పక్కవాళ్ళని కాలుస్తూ (అగ్గి పెట్టెల కోసం) కాలుస్తారు. అదేమి ఆనందమో సీరియస్‌గా వెళ్తోంటే ఆపి మరీ టైమెంతయిందని దబాయిస్తారు. జబర్దస్తీగా బస్తీల్లో. మొన్ననొకడు పెద్దబజార్ దగ్గర ఆపి ఎడంచేతివైపు కుడిచేత్తో చూపించి ఎంతయిందన్నట్టుగా అడిగాడు మౌనంగా. తనుకూడా మౌనంగానే కుడిచెయ్యి ఎత్తి మూడు వేళ్ళు చూపించాడు. వాడు మారుమాటాడకుండా వెళ్ళిపోయాడు గాని, వాడిమాడుమొహం మాంచి హ్యూమరస్‌గా వుంది నవ్వొచ్చింది. తనలోతానే నవ్వుకున్నాడు రామం.

"ఏంటి సార్ మీలో మీరే నవ్వుకుంటున్నారు" అంటూ పల్కరించాడు పక్కాయన. ఒకసారి యోగక్షేమ సమాచారాల్తో వుద్యోగ సద్యోగ వివరాల్తోసహా విచారించాడిందాక. మళ్ళీ ఇప్పుడెందుకు? అయినా చాలామంది మనుషులు బస్సుల్లో. ట్రెయిన్లలో పక్కవాళ్ళని మాటల్లోకి దింపి వాళ్ళ వ్యవహారాలు ఆరా తీస్తారు. అదో సరదా!

"అబ్బే ఏం లేదండీ" అన్నాడు రామం మర్యాదకి.

"ఎం లేదంటే ఏదో వుంది" అన్నాడాయన అదోలా నవ్వుతూ.

ఏదీ లేదంటే ఏదో వుందంటూ చికాకు పెడితే ఏం చెప్తాడు? ఏదీ లేదన్నపుడు ఊరోకవడం మర్యాదస్తులు చెయ్యవలసిన పని.

ఇందాక అలాగే. "ఏం పనిమీద వెళ్తున్నారు ఆ వూరికి?" అని అడిగాడు.

"ఊరికే" అన్నాడు తను ఏమనాలో తోచక.

"స్నేహితులున్నారా? ఎవరు? ఆ వూళ్ళో మనకంతా తెలిసినవాళ్ళే. అబ్బే మరేం లేదు. పెళ్ళిచూపులుకా? అబ్బే ఏం లేదు. వయసుగదా అందుకూ" అంటూ మొదలుపెట్టాడు.

కొందరు మనం చెబ్తున్నదిఎదుటివాళ్ళు వింటున్నారా, లేదా అన్న విషయం ఆలోచించరు. అతన్ని ఎలా వదిలించుకోవాలో తెలీలేదు. ఊఁ ఆఁ అంటున్నాడు. కొంతసేపు పోయాక జోగడం మొదలుపెట్టాడు పక్కాయన. మళ్ళీ రామం అటూ,ఇటూ చూడసాగాడు.

బస్ ఓ ఊర్ని సమీపించింది. ఈవూరే రామం వెళ్తున్నది బస్ ఊర్లోంచివెళ్తోంది. సందుల్లోంచి గొందులోంచి బస్ వెళ్ళి బస్టాండుచేరింది. బస్‌లో చాలామంది నిలబడ్డారు. బస్ ముందుకు వెళ్ళింది. వెనక్కి మళ్ళింది. చివరికి ఆగింది.

మబ్బు మటుమాయమైనట్టుంది. ఎండ మండిపోతోంది.

బస్టాండులో ఒక అధునాతన యువతి నిలబడి వుంది. కళ్ళకి జోడు. కాళ్ళకి జోడు. పౌడర్ కోటింగ్. అరంగుళం మందాన. నాజూగ్గా వుంటూనే నిక్కగా, నీటుగా వుంది. గులాబీరంగు చీరె. అదే రంగు జాకెట్. అదే రంగు చెక్కిళ్ళు. ఒళ్ళు. ఎత్తు మడమలజోళ్లు జడపొడవుగా నాట్యంచేసే నాగకన్యలావుంది. ముందున్న జడనువెనక్కీ వెనకనున్న జడనిముందుకో వేసుకుంది. పెదవులు ఎర్రగా మెరుస్తున్నాయి. కాళ్ళ వేళ్ళకీ, చేతి వేళ్ళకీ కూడా రంగులున్నాయి. పెద్ద పెద్దగోళ్ళున్నాయి.

అన్నట్టు ఆమె కళ్లు కూడా పెద్దవే. ఆ కళ్లు చుఱగ్గా అటు, ఇటూ చూస్తున్నాయి. అనేక కళ్ళని ఆకర్షిస్తున్నయి, రామం కూడా ఆమెని చూశాడు. చాలా అందంగా, ఆకర్ష ణీయంగా వుందనుకున్నాడు.

" 'ఓహో నవ్యస్త్రీ' 'హాయిహీలు యానా!' అనుకున్నాడు. ఈమె నాగరీక మహిళకాదు యువతి అనుకున్నాడు. కళ్ళు తిప్పుకోలేకపోయినా తిప్పుకున్నాడు సంస్కారవంతుడు రామం!

బస్ స్టాండ్‌లో నలువైపులా చూశాడు తనని రిసీవ్ చేసుకోడానికి ఎవరైనా వచ్చారేమోనని. ఎటు చూసినా ఎవరూ కన్పించ లేదు. ఏం చేయాలా అని ఆలోచిస్తున్నాడు. బస్‌లోంచి దిగినవాళ్ళుకూడా ఒకరూ ఒకరూ జారుకున్నారు. మళ్ళీ బస్ స్టాండు గత స్వరూపాన్ని పొందుతోంది.

ఇంతలో నవ్యస్త్రీ హుందాగా నడుస్తూ రామం దగ్గరకి వచ్చింది.

"ఎక్స్‌క్యూజ్ మీ, మీరు.... మిస్టర్ రామారావ్ డి. యు. కే. నా?" అంది.

"ఎస్.... మీరు" అన్నాడు రామం.

"ఐ యామ్ మిస్ రాధ" అంది రాధ.

ఈమే నా రాధ. తన ఊహల విభావరిలో తారక— అనుకున్నాడు. కానీ ఆమే రిసీవ్ చేసుకోవడానికి రావడం కించిత్ ఆశ్చర్యాన్ని కలగజేసింది అతనికి. అయినా, "ఐ యామ్ వెరీ హాపీ టు బీ రిసీవ్‌డ్ బై యూ" అన్నాడు

"ఐసీ" అన్నది రాధ.

పెళ్ళి చూపులు బస్టాండ్‌లోనే అయిపోయాయి. ఇంక వెనక్కి వెళ్ళిపోవడమా? ముందుకి వెళ్ళడమా? ముందుకి వెళ్ళడమే మర్యాద. నడిచి వెళ్ళడమా? రిక్షానా? జటకానా? ఎలా వెళ్ళడం? ఇదెక్కడి సమస్య? నడవడం కష్టం. రిక్షా ఇంకా కష్టం. జటకా నాటుసరుకు అనుకుంటుందో, దొరుకుతుందో, దొరకదో ఏమనాలో తెలీక కొట్టుమిట్టాడుతున్నాడు రామం.

ఆమే ఇనీషియేటివ్ తీసుకుని "నడిచే వెళ్దాం. మీకు లగేజ్ ఏం లేదుకదా" అంది.

'అబ్బే ఏంలేదు ఈ హాండ్‌బాగ్ తప్ప.' అన్నాడు రామం బెరుకుగా.

'వేయబోవని తలుపు, తీయమంటూ పిలుపు. రాధకెందుకో నవ్వుగొలుపు....' ఈ పదాలే ఎందుకో రాధకి పదే పదే గుర్తుకు వస్తున్నాయి

ఆమె పెదవుల చిరుదరహాసం రేఖా మాత్రంగా మిగిలింది. రామం మొహం చూస్తున్నకొద్దీ ఆమెకు ఆ పదాలే మరీ మరీ గుర్తొస్తున్నాయి.


పుస్తక **ప్రపంచం** మాస పత్రిక

ప్రత్యేకాకర్షణలు:

**యద్దనపూడి సులోచనారాణి** సీరియల్

**కలలకౌగిలి** చదువుతున్నారా?

మే '80 సంచికలోని ఇతర ఆకర్షణలు

* పరస్పరం శీర్షికలో -
వాసిరెడ్డి సీతాదేవి ⇄ డా॥ సి. ఆనందారామం

* ఇల్లిందల సరస్వతీదేవి నవల 'ఈ చీకటి విడదేమి?'

* S.P. బాలసుబ్రహ్మణ్యం బ్లోఅప్ * బాపు కార్టూన్లు

1/8 డెమ్మీ సైజు • 92 పేజీలు • రూ. 1·50

ఏజెన్సీ వివరాలకు:

**ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్**

3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్ - 500003



# ఋణం

వ్యాపారాభివృద్ధి కోసం ఆకర్షణీయమైన షరతులమీద భవనం, వ్యాపారం, షాపులు, భూములు, థియేటర్లు, లిమిటెడ్ కంపెనీలు, పరిశ్రమలు వగైరాలపై రు. 20,000 లేక ఆపైన ఋణం లభించును.

వ్రాయండి లేదా సంప్రదించండి. ఫోన్ : 395126

**SUPREME CORPORATION (BANKERS)**

**F-15 ",EVEREST" 7th Floor, Near Famous cine laboratory,**
**Tardeo Road, BOMBAY-400 034.**

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులో.



# కావలెను

Registered by Govt

ఉద్యోగములు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వములందు ఫీల్డ్‌మెన్, ఫీల్డ్ అసిస్టెంటు, ఫీల్డ్ మేస్త్రీ, టీకిపింగు మేస్త్రీ, V. D. O. ఉద్యోగములు నెలకు రు. 450/– to 750/–ల వరకు జీతము పొందుటకు గవర్నమెంటువారిచే నిర్వహించబడు వ్యవసాయ పరీక్షలకు 2 నెలలు శిక్షణ యివ్వబడును.

ఉచితము : శిక్షణ పొందు ప్రతివారికి స్టయిఫండు రు. 105/–లు, భోజనము, హాస్టలు వసతులు, పుస్తకములు యివ్వబడును. S. S. C., Inter తప్పినవారికి సబ్జక్టులలో ఉచిత శిక్షణ యివ్వబడును.

అర్హతలు : 7th Pass to Degree.

స్త్రీలకు ప్రత్యేక హాస్టలు కలదు. పోస్టు ద్వారా కూడా తెలుగులో శిక్షణ కలదు. స్త్రీలకు ఎంబ్రాయిడరీ అల్లికలు ఉచితముగా నేర్పబడును. పై ఉద్యోగములు చేయుటకు శిక్షణ పొందువారు అప్లికేషనుకొరకు ఈ ప్రకటన వెలువడిన 12 రోజులలో రు. 4/– పోస్టల్ ఆర్డర్ / M. O. చేసి పొందవచ్చును.

**Principal S. N. A. T. Training Institute**
**CHILAKALURIPET, GUNTUR Dt 522 616.**

## లక్షలాదిమందికి ఆహ్వానం

టెన్త్‌క్లాస్, ఇంటర్ మీడియట్, డిగ్రీ ప్యాసయినా/తప్పినా/చదువుచున్నా ఎవరైనాసరే తమ ఫొటో, అడ్రెస్, వివరాలతో పాటు 50 పైసలు స్టాంపులు జతపరుస్తూ "ఇంటర్నేషనల్ ఫ్రెండ్స్, బావాజీపేట, విజయవాడ-520 003 కి పంపిస్తే మీకింకా పైసా ఖర్చు లేకుండా దేశ, విదేశీయుల ఫొటోలతో మొదటిసారిగా ప్రచురిస్తున్న "స్నేహజ్యోతి"లో ఫ్రీగా ప్రింట్ చేస్తాం! రచయితలు, ఉత్సాహవంతులు కూడా పంపవచ్చు- అందరికి ఆహ్వానం!

VTS/1/80

## సినిమా తారలు

నేటిమేటి సినీ తారలు శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫొటోల సెట్టు కావాలంటే 5 రూ॥లు. కేవలం ఒకే ఫొటో కావాలంటే రూపాయిన్నర. పాత కొత్త నటీనటులు, దర్శకులు, రచయితల, సినీ నిర్మాణ సంస్థల అడ్రసులు- ఫోను నెంబర్లుగల పుస్తకం కావాలంటే 2 రూ॥లు ఈ క్రింది అడ్రసుకు మనియార్డరు చేయండి.

వై. కె. మూర్తి,
దాసరివారి వీధి, విజయవాడ-2.

## అందరినీ అలరించే "జ్యోతిచిత్ర"

చదివి ఆనందించండి!

డా॥ పి. వి. కె. రావ్, B. A.,
వె[illegible]దాన్ వైద్యాచార్య, సెక్స్ స్పెషలిస్ట్



వివాహము వాయిదా వేయ నవసరంలేదు. హస్త ప్రయోగం, నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనములకు ఆయుర్వేద చికిత్స పోస్టు ద్వారా చికిత్స కలదు.

[illegible]స్ క్లినిక్
టి. బి రోడ్ తెనాలి. ఫోన్ : 700. 1010.

SUVARNA


రామం మౌనంగా నడుస్తున్నాడు. ఆసలిసారి పెళ్ళి చూపులకీ, గతంలో జరిగిన పెళ్ళి చూపులకీ ఎంత మాత్రం సంబంధం లేదుగాక లేదు. ఇదో విచిత్రమైన మలుపులా వుంది, తన పెళ్ళిచూపుల చరిత్రలో. ఇదే తుదిమలుపు కాదుకద! అలా అనుకుంటే ఎందుకో ఒక్కసారి వెన్నులోంచి చలి వేసింది రామానికి.

తుది మలుపుకి తొలి పలుకులా ఆమె సంభాషణ కుపక్రమించింది-"మీకు పుస్తకాలు చదివే అలవాటు వుందా?" అంటూ.

"ఉంది" అన్నాడు ముక్తసరిగా.

"తెలుగులో ఎవరి రచనలు మీకిష్టం?" అంది రాధ.

"కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, దగ్గర్నుంచి విప్లవ కవులదాకా చదివాను."

"మునిమాణిక్యం 'కాంతం కథలూ', దీక్షితులుగారి 'పటీరావ్ కథలూ' చదివారా?" రాధ యాథాలాపంగా.

"దీక్షితులుగారి పటీరావు కథలన్నీనూ, కాంతం కథలు కొన్నీనూ చదివాను." ఇదేమిటిలా తిరుగుతోంది సంభాషణ— రామం.

"మీరు బి.ఎ;లో లిటరేచర్ తీస్కొన్నారా?" అన్నాడు.

"కానండీ... నాకెందుకో లిటరేచర్ అంటే మహా ఇష్టం."

'చచ్చాం.' అనుకున్నాడురామం. తనకీ ఇష్టమేకాని తన సతికిష్టమంటే ఫరవాలేదు మహా ఇష్టమంటే కష్టమే.

'పటీరావ్‌మీద మీ అభిప్రాయమేమిటి అంది క్రాసెగ్జామినర్లా. లేకపోతే రామానికలా అనిపించిందో.

"మంచి పుస్తకం సరదాగా వుంటుంది నవ్వు తెప్పిస్తుంది. కాకపోతే ఇవాళ కొంచెం అబ్సలేట్‌గా అనిపించవచ్చు కొన్ని కొందరికి."

"అదికాదు. పటీరావ్ అంటే కళావటీ రావ్ లాటి స్త్రీ మీద."

రామానికి భయమేసింది. ఇదెక్కడి బాధరా బాబూ అనుకున్నాడు. పటీరావ్ లాటి సోషల్ స్త్రీ భర్త మీద చిలిపి పన్లు, ప్రైజు కోసం చేసినా.. ప్రేమతో చేసినా.. దేనికోసం చేసినా.. ఇదిగో ఈ ఇగో వుండే అది వోడ్‌హౌసియన్ హ్యూమర్‌ని పుస్తకాల్లోనే చదవగలదు. మరందుకే వెన్నులోంచి చలి వెయ్యడం.

ఇంతలో అతని అదృష్ట చక్రంలా వాళ్ళ ఇల్లు దగ్గర పడింది. వాళ్ళింట్లో అందరూ వాళ్ళకోసం ఎదురు చూస్తున్నారు. లోపలికి తీసుకెళ్ళారు.

కూర్చోమన్నారు.

కూర్చున్నాడు.

మళ్ళీ మాటలు, రాధా వాళ్ళు ఇద్దరన్నలూ.

ఒకతను డాక్టరు, ఇంకోఅతను యం.యస్.సి. చదువుతున్నాడు. వాళ్ళ నాన్నగారు మిలిట్రీలో పన్జేసి రిటైరయ్యారు. వాళ్ళ అమ్మగార్ని చూస్తే రామానికి నమస్కారం పెట్టాలనిపించింది. సనాతన ఆచార విచారాలకి ప్రతీకలా వుంది ఆవిడ. ముత్తైదు కుంకుమ బ్రతుకంత చాయ.

డాక్టరుగారు తన ప్రాక్టీసూ, పేషెంట్లూ, గొడవలూ హ్యూమరస్ వెయిన్లో చెబుతున్నాడు. ఎమ్మెస్సీ అతను కొంత సేపుండి టెన్నిసుకి వెళ్ళిపోయాడు. రాధా వాళ్ళ అమ్మగారు లోపలికి వంట చేసుకోవడానికో, మరి దేనికో వెళ్ళింది వాళ్ళ నాన్నగారు ఇంట్లో లేరు, డాక్టరుగారికోసం ఎవరో వస్తే వెళ్ళారు.

మళ్ళీ రాధ కంటిన్యూ చేసింది. "నాకు రావులాటి క్యారెక్టరిష్టం" అంటూ.

రామానికి గుండె గొంతుకలోన కొట్టాడింది భయంతో

కాని తనకి ఎ శాంతాదేవో, "సంసారం"లో అలివేలో, 'సీత ముచ్చట్లు'లో కొన్ని కొన్ని సందర్భాల్లో సీతా నచ్చుతారని ఎలా చెప్పడం? వీళ్ళెవరూ ఎస్సెల్సీకి మించి చదువుకోలేదు. కాని అసల్సిసలైన ఆంధ్ర వనితలు. నాకు ఆంధ్ర వనిత కావాలి గాని ఆధునిక యువతి కాదని ఎలా చెప్పడం? ఆధునికం కూడదని కాదు. ఆంధ్రత్వం పోకూడదని ఎలా చెప్పడం?

తను సనాతనాచారవిచారధారలాగునూ, ఆమె నవీన సంస్కృతిపై మోజుగల యువతిలాగునూ గోచరించారు రామానికి.

చదువుంటే సంస్కారంలేదు. సంస్కారానికి చదువు కావాలి. చదువూ సంస్కారముండి అంగంలేదు. అందం వుంటే ఇవేవీ లేవు. అందం చదువూ వుండి అహంకారం వున్నవాళ్ళే. ఎలా పెళ్ళి చేసుకోవాలో అర్థం కాలేదు. పెళ్ళి యింత సమస్యా? ఆశ్చర్యం వేసింది రామానికి. దిగితే కాని లోతు తెలీదు!

అయినా వీళ్ళేవిటి? పెళ్ళి చూపులకి వచ్చిన వాణ్ణి ఒక్కణ్ణీ వదిలేసివెళ్ళిపోయారేంటి? ఆ సమయంలో పెళ్ళి చూపులకి తను ఒక్కడూ రావడం ఎబ్బెట్టుగా తోచలేదు రామానికి

రాధ ఏదో అడుగుతోంది.

రామం ఏదో చెబుతున్నాడు.

"రాధ. వేయబోవని తలుపు. తీయమంటూ పిలుపు తన కిష్టం" అంది.

# మరి మృత్యువు గొప్పేమిటి?

గాడిద మీద బరువేసి వెనకాల నడిచేవాడు
కష్టాలు తన బుజాన మోసుకుపోతున్నాడు
వెనకాలగా కాలం వచ్చి వాణ్ణి వెన్నుపోటుపొడుస్తుంది,
బీద సాదల బ్రతుకుల్లో అది వంకరగానే నడుస్తుంది.

మరి బ్రతుకంత భారమైతే ఎందుకంత మక్కువ!
మృత్యువా జీవితమా ఎది నిజానికి ఎక్కువ?

జీవితం మరు భూమిలో అల్లుకున్న మల్లెపందిరి అనుకుందాం
బాధల పూలల్లోనుంచే బోధల పరిమళం పుడుతుంది
దానిలోనే నీ నిజస్వరూపం కండ్లకు రూపు కడుతుంది.

మెట్లుజారి పడతామనే భయంతో కొండెక్కడం మానుకుంటామా?
చివరికి కొండెక్కడం తప్పకపోయినా
ఒత్తివెలగడం మానుకుంటుందా?

వందేండ్ల బ్రతుకులో నువ్వు మృత్యువును
వెలసార్లు గెలుస్తావు
మరి దాని గొప్పేమిటి?. దాని గెలుపు ఒకసారే!
చచ్చినా బ్రతికే వుండే నాబోటివాడి విషయంలో
ఆ ఒక్క ఘనతకూడా దక్కదు దానికి!

— కుందుర్తి

"నల్లనివాడా నే గొల్లపిల్లనో పిల్లన గ్రోవూదుమా. గోపాలకృష్ణుడు నల్లన తన కష్టం" అన్నాడు రామం.

"బంగారు పాపాయి బహుమతులు పొందాలి" కూడా అన్నాడు.

"పాట ఇష్టవేఁగాని పాపలు ఇష్టవుండరు నాకు"— రాధ.

ఆశ్చర్యపోయాడు రామం. చిట్టి పాపలంటే తనకెంతో ఇష్టం.

"వానకురిస్తే మెరుపుమెరిస్తే ఆకసమున హరివిల్లు విరిస్తే.... నోళుల వేళులు పాల బుగ్గలూ ఎక్కడ చూస్తే అక్కడ మీర్ట. నాకెంతో ఇష్టం. పాపలుమంచికిరూపాలు" అన్నాడు రామం.

మరో పావుగంట మాట్లాడాడు. మరో పాతిక విషయాల్లో ఆమెకీ, తనకీ అభిప్రాయభేదాలున్నాయని గ్రహించాడు.

తనెంత సంప్రదాయమని భావిస్తాడో ఆమె అంత మోడ్రన్‌గా ఆలోచిస్తుంది.

కాఫీ, టిఫిన్, నీళ్ళూ ఏవీకూడా లేకుండా వెన్దిరిగి వచ్చేశాడు రామం.

రాధా వాళ్ళ అమ్మగారు "ఇవేళ్టికి వుండకూడదూ?" అంది.

వుందామనుకున్నాడు రామం.

ఎందుకూ?

కతికితే అతకదు కనుక.

కానీ ఎలాగో తాను చేసుకోబోవటం లేదు కదా అనుకుని - అసలే మొహమాటస్థుడు - "అబ్బే వద్దండీ వస్తానండీ" వినయంగా అని వచ్చేశాడు వెనక్కి.

ఎంతమాత్రం రాధని చేసుకో కూడదనుకున్నాడు రామం.

ఎందుకు?

రాధకు అందం వుంది. చదువుంది. తెలివుంది. మరెందుకు? ఏమో?

అదే వాళ్ళనాన్నగారడిగితే చెప్పలేక పోయాడు రామం.

*          *          *

ఆర్నెల్ల తర్వాత రామం రాధ మెడలో తాళి గట్టాడు. కాని చిరకాల వాంఛ అచ్చమైన ఆంధ్ర యువతిని చేసుకోవాలనుకోవడం. అది కుదరలేదు. దురదృష్టం కాని ఆ దురదృష్టమే అదృష్టంగా పరిణమించి. రాధవంటి స్త్రీని వివాహమాడటం సంభవించిందంటాడు రామం.

ఇంకో విషయం.

అవేళ రామాన్ని తారెత్తించడంకూడా పంతానికి చేసిందట రాధ.

పెళ్ళిచూపుల్లో చాలామంది యువకులు అది పాడూ, ఇటు ఆడూ, నడూ, గిడూ, అంటారని కొంతా, రివర్స్ గేర్‌లో ఇంటర్వ్యూ ఇస్తే యువకులు వివాహమాడరన్న వాళ్ళన్నని ఓడించడానికి కొంతా.

పోతే, రామం ఎందుకు రాధని చేస్కొన్నాడో తెలుసుకోవాలంటే వాళ్ళవూరైనా వెళ్ళాలికదా. దూరతీరానికి వెళ్ళయినా చూడాలి మరి.

"పెళ్ళిచూపులు: అసహజ వాతావరణంలో అసహజంగా, అయోమయంగా జరిగే ఒక ఇంటర్వ్యూ" అని గ్రహించాడేమో రామం.

*          *          *

పుస్తకాలు చదివేసి, ఇవాళ్రోజున కూడా సున్నితత్వం మాత్రమే కల్గిన సుకుమారి రాకుమారి, ఏడు మల్లెపువ్వుల ఎత్తు- రావాలనో, షర్మిలీ కావాలనో అనుకోవడం ఓ రకమైన భ్రమ. ఇలాటి భ్రమలు చాలామంది యువకులకి కల్గడం వల్నే కనీసం కొంతమందైనా ఔట్ బర్స్ట్ అయి 'చదువొద్దు సంధ్యొద్దు' అనడం. మగవాళ్ళు అనకుండా. పార్టీల్లో స్టేటస్ మెంటేన్ చేస్తూ, వంటింట్లో వండేస్తూ అమాయకంగా మొహం పెట్టేస్తూ (మళ్ళీతన్మాత్రం సినిమాల్లోనూ, బజార్లోనో ఎలాబెడ్తే అలా వుండొచ్చు. సినిమాల్లోనూ, బజార్లోనూ అమ్మాయిలు విచ్చలవిడిగా వుండాలి) వుండే పాపలు కావాలని పాపం విలవిల్లాడిపోతున్నారు.

అలాటి 'అంధ ఆంధ్రత్వ రామా' లకి తలపుల తలుపులు తెరవబడాలని ఆశిసూ.

[తెలుగువాళ్ళకి చాలా చక్కటి కథల్నీ, చెలం లేఖల్ని ఇచ్చి తను మాత్రం మరుగున పడిపోయిన శ్రీ చింతా దీక్షితులుగారి గురించి తెలుసుకోవాలనిగాని చదవాలనిగాని కనీసం ఒక్కరికి అన్పించినా (ఈ కథ చదివేక) నా కథ సక్సెస్‌ఫుల్లే అనుకుంటా.]